# చేరికల జోరు..
# బిఆర్ఎస్ హోరు..

- పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు...
- నిత్యం కారెక్కుతున్న కాంగ్రెస్ పార్టీ వందలాది మంది నేతలు
- వివిధ పార్టీల నాయకులు గులాబీ గూటికి చేరేందుకు క్యూ
- పగిడేరు గ్రామపంచాయతీలో సుమారు 50 కుటుంబాలు చేరిక
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన రేగా కాంతారావు



**శామ్, ఆగష్టు30(కెరటం ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామపంచాయతీ పరిధి లోని పలు గ్రామాలలో పర్యటనల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సహా వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లా డుతూ పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు సహా వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అన్ని వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీతోనే జరుగుతున్నదని అన్నారు. శ్రమించి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.



## సింగరేణి కార్మికులకు 11వ వేజ్ బోర్డు అరియర్స్‌ను
# వెంటనే చెల్లించాలి

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



**శామ్, ఆగష్టు30(కెరటం ప్రతినిధి)**
సింగరేణి కార్మికులకు 11వ వేజ్ బోర్డు అరియర్స్‌ను వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేశారు. శేషగిరి భవన్‌లో జరిగిన యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ ఆఫీసు బేయరెర్లు, పిట్ కార్యదర్శుల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్ మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు బాపతు 23 నెలల అరియర్స్‌ను కోల్ ఇండియాలో, సింగరేణిలో చెల్లించాలని సూచిస్తూ సర్క్యులర్ జారీ చేసినప్పటికి సింగరేణి యాజమాన్యంలో ఎలాంటి స్పందన లేకపోవడంపట్ల వారు తప్పు పట్టారు. కోల్ ఇండియాలో అట్టి 23 నెలల అరియర్స్‌ను సెప్టెంబర్ 1న చెల్లించుటకు ఏర్పాట్లు చేస్తున్నారని కానీ సింగరేణి యాజమాన్యం మాత్రం ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ, ఎలాంటి చర్యలు గైకొనడంలేదని, దానికి కారణాలు తెలియ జేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కష్టార్జితాన్ని అప్పనంగా ఇతరుల కు బదలైంచుటలో చూపిన శ్రద్ధ కార్మికులపై లేకపోవడం పట్ల వారు తప్పు పట్టారు. సింగరేణి కార్మికులు ఈ అరియర్స్ మొత్తాన్ని వొకే సారి పొందినచో, వాటిని సద్వినియోగం చేసుకొనే అవకాశం ఉందని, కావున సింగరేణి యాజమాన్యం కూడా కోల్ ఇండియాలో మాదిరిగా 23 నెలల అరియర్స్‌ను సెప్టెంబర్‌లో చెల్లించే ఆగష్టు జీతంతో కలిపి చెల్లించాలని, లేని యెడల సింగరేణి వ్యాప్తంగా ఆందోళనకు ఉపక్రమిస్తామని శేషయ్య, వెంకట్ సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, సహాయ కార్యదర్శి ఎస్. రాము, టి.నాగయ్య, పి.వి.సుబ్బారావు. సుధీర్, రంశంకర్, రవీందర్, ఏం.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.






## లయన్ కోనేరు సేవలు చిరస్మరణీయం
### పూర్వ జిల్లా గవర్నర్ లయన్ గోపాలరెడ్డి

**శామ్, ఆగష్టు30(కెరటం ప్రతినిధి)**
లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో స్వర్గీయ లయన్ కోనేరు నాగేశ్వరావు జయంతి సందర్బంగా రైల్వేస్టేషన్ ప్రాంగణంలో యాచకులకు ఆహార పొట్లాలు పంపిణీ అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ పోరేటి గోపాల్ రెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. కోనేరు నాగేశ్వరావు మాజీ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అనేక సేవలు ప్రజలకు చేసారని అలాగే కొత్తగూడెంలో లయన్స్ క్లబ్‌ను స్థాపించి గవర్నర్ స్థాయికి ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ కోటేశ్వరరావు, కోనేరు తనయుడు కోనేరు పూర్ణ చందర్ రావు, ప్రోగ్రాం చైర్మన్ పల్లబోతు శ్రీనివాస్, రీజనల్ చైర్మన్ రాజయ్య, మొరిశెట్టి మోహనరావు కోశాధికారి చెరుకు శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ప్రభాకర్, శశి, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.





## పివికే.5ఇంక్లైన్ ఆకస్మిక తనిఖీ

**శామ్, ఆగష్టు30(కెరటం ప్రతినిధి)**
కొత్తగూడెం ఏరియాలోని పివికే.5 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ మైన్‌ను డైరెక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి ఆకస్మిక తనిఖీను చేశారు. ఈ సందర్భంగా వారు గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌ని ఉత్పత్తి గురించి అడిగి తెలుసుకుని, కొత్తగూడెం ఏరియాలోని అత్యధిక గైర్హాజరవుతున్న ఉద్యోగులు పీవీకే వారే ఉండడం వలన వారికి తగిన కౌన్సిలింగ్‌ను ఇప్పించి వారి హాజరు శాతమును పెంచవలసిందిగా ఆదేశించారు. మ్యాన్ రైడింగ్ సిస్టంను పరిశీలించి త్వరితగతిన మ్యాన్ రైడింగ్ సిస్టం పనులను పూర్తిచేయాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డితో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, పీవీకే.5 ఇంక్లైన్ ఏజెంట్ బి.రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఫిట్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాస్, రక్షణ అధికారి షాకీర్, సంక్షేమ అధికారి అజయ్, గేన్వెల్ ప్రాజెక్ట్ మేనేజర్ జిపి. రావు, సర్వేర్ ఏం ప్రదీప్ పాల్గొన్నారు.

